Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 327 | హైదరాబాద్ | మంగళవారం, 13 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



నినదించిన ఇండీ

- సీఈసీ జ్ఞానేశ్‌పై ఫిర్యాదుకు సుప్రీంకోర్టు దాకా ర్యాలీ
- తరలివచ్చిన వేల మంది
- బ్యాట్స్‌మన్ మాస్కులతో రాహుల్, ఖర్గే
- సీఎం రేవంత్, మంత్రులు, నేతలు కూడా..!
- సుప్రీంలో 10 పార్టీల తరఫున 11 పిటిషన్లు.. నేడు విచారణ
- జ్ఞానేశ్‌ను తొలగించాలని, 'సర్'ను ఆపేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

ఇండీ కూటమి మహా ర్యాలీతో ఢిల్లీ వీధులు మరోసారి దద్దరిల్లాయి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామానే ఎజెండాగా 'ఛలో ఢిల్లీ – మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండీ కూటమి పార్టీలు ఒక్కటిగా ముందుకు కదిలాయి. కన్నాట్ ప్లేస్ – బారాఖంబా జంక్షన్ నుంచి

-2వ పేజీలో

ఉద్యమస్థలి జంతర్ మంతర్‌కు తాళం

- ఇకపై ధర్నాలు, ఆందోళనలు, నిరసనలకు 'నో'
- జంతర్‌మంతర్ పేరును 'నిరసన వేదికల'జాబితా నుంచి తొలగించిన ఢిల్లీ పోలీసులు
- డీనోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ
- ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్యానికి శాపం

న్యూఢిల్లీ, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

దేశ రాజధానిలో ఉద్యమాల రాజధానిగా, నిరసనకారులకు సిసలైన చిరునామాగా వెలుగొందుతూ దశాబ్దాల కాలంలో ఎన్నెన్నో చరిత్రాత్మక ఉద్యమాలకు కేరాఫ్‌గా నిలిచిన, ఉద్యమ నినాదాలతో అనునిత్యం హోరెత్తిపోయే జంతర్‌మంతర్‌లో ఇకపై నిశ్శబ్దం రాజ్యమేలనుంది. సెంట్రల్

-2వ పేజీలో

తెలంగాణ ఆడబిడ్డల
ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారికంగా నిర్వహించుకున్నాం..



- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్..

హనుమకొండ, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ అని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారికంగా వేడుకలను నిర్వహించుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. వడ్డేపల్లి బండ్ పై హనుమకొండ ఆడబిడ్డలతో కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా, వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకులు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్, మహిళా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు.

పూలను పూజించే ఘనమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ, గౌరమ్మను కొలుస్తూ జరుపుకునే మన ఆడబిడ్డల వేడుక ఇది అని పేర్కొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి..ఆటపాటలు, కోలాటాలతో ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ అని అన్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లను ముందు పెట్టుకుని.. పుట్టెడు దుఃఖంతో బతుకమ్మ ఆడాల్సిన

-2వ పేజీలో



గులాబీ శ్రేణుల ఉత్సాహం..

- ఘనంగా బీఆర్ఎస్ జిల్లా దశాబ్ది ఉత్సవాలు

జగిత్యాల, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

జగిత్యాల జిల్లా ఏర్పాటు దశాబ్ది ఉత్సవాలను జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేయడంతో ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం జగిత్యాల పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అక్కడి నుండి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు "జై కేసీఆర్, జై తెలంగాణ" నినాదాలతో హోరెత్తిస్తూ పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు భారీ పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా

-2వ పేజీలో

ఓట్ల తొలగింపు కుట్రలో మోదీ, షా



- వారిద్దరే భాగస్వాములంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

న్యూఢిల్లీ, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, అధికారాన్ని శాశ్వతంగా తమ గుప్పిట్లో ఉంచుకోవాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పేదలు, దళితులు, ఆదివాసులు, గిరిజనులు, మైనారిటీలు, యువత ఓట్లను లక్ష్యంగా చేసుకుని వారి ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు.దేశంలో ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారని, దీనిపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం 'సైమన్ గో బ్యాక్'ఉద్యమం సాగిందని, ఇప్పుడు ఓటు హక్కును కాపాడుకునేందుకు 'జ్ఞానేశ్ గో బ్యాక్', 'ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు. 'ఓట్ బచావో.. దేశ్ బచావో'ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సోమవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో సీఎం సమావేశమయ్యారు. రాహుల్ బస్సు యాత్రకు ముందుగా నిర్వహించిన సమావేశంలో రేవంత్

నేత్ర పర్వం.. శిలాన్యాసం

- ఖమ్మంలో వైభవోపేతంగా శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రానికి భూమి పూజ
- ప్రజలందరూ ఒకే కుటుంబంలా జీవించాలంటూ చినజీయర్ స్వామి ఉద్బోధ



ఖమ్మం, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

'మన ధర్మం ప్రపంచానికే ఆదర్శం. వసుదైక కుటుంబమనే వైదిక (భగవత్) సంప్రదాయం మనది. కులం, పేదాధనికా భేదం లేకుండా ఒకే కుటుంబంలా జీవించాలి' అని త్రిదండి చినజీయర్ స్వామి ఉద్బోధించారు. ఖమ్మం నగర పరిధిలో కొత్తగూడెం – అల్లీపురం గ్రామాల మధ్య తితిదే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రానికి సోమవారం అంగరంగ వైభవంగా భూమిపూజ నిర్వహించారు. తితిదే వేదపండితుల సమక్షంలో చినజీయర్ స్వామి చేతుల మీదుగా శిలాన్యాస పూజలు చేపట్టారు. నేత్రపర్వంగా సాగిన ఈ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు, జేఈఓ శరత్ తదితరులు

-2వ పేజీలో



రైతు సమస్యలను పక్కన పెట్టి దిల్లీలో రాజకీయాలా?

- వెంటనే ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రకటించాలి
- భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

ఒకపక్క రాష్ట్రంలో రైతన్నలు సమస్యలతో అల్లాడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు దిల్లీలో రాజకీయాలు

-2వ పేజీలో

రాజ్యాంగ వ్యవస్థలపై ఇండీ కుట్రలు

- గతంలో బోగస్ ఓట్లు తీసేయాలన్నది వారే
- తెలంగాణలో రైతుల కష్టాలను గాలికొదిలేసి ఢిల్లీలో డ్రామాలు
- బీజేపీ ఎంపీ డా. కే లక్ష్మణ్ విమర్శలు

అక్టోబరు 12 (ప్రజాతీర్పు)

ఎన్నికల్లో ప్రజా మద్దతు కూడగట్టుకోలేక, రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి కుట్రలకు తెరలేపాయని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ ఎంపీ డా. కే లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బోగస్ ఓట్లు తీసేయాలని గతంలో వారే డిమాండ్ చేశారని పేర్కొన్నా రు. తెలంగాణలో రైతుల కష్టాలను గాలికొదిలేసి ఢిల్లీలో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మ్యాప్‌లు చూడండి దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో అక్రమాలను ప్రక్షాళన చేయాలన్నది కాంగ్రెస్ నాయకులేనని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లో 60 లక్షల బోగస్ ఓట్లున్నాయని కమల్‌నాథ్, గుజరాత్‌లో 40 లక్షల దొంగ ఓట్లను తొలగించాలని పీసీసీ అధ్యక్షుడిగా శక్తిసింగ్ గోయిల్, ఢిల్లీలో 10 లక్షల నకిలీ ఓట్లున్నాయని అర్విందర్ సింగ్ లవ్‌లీ, 11



లక్షల బోగస్ ఓట్లను తొలగించాలని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్వయంగా ఎన్నికల సంఘానికి గతంలో వినతిపత్రాలిచ్చారని తెలిపారు.

కేరళలో సీపీఎం దొంగ ఓట్లను తొలగించినందుకు కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల ఎన్నికల సంఘానికి బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. అక్రమంగా నివసించే వారి ఓట్లను

-2వ పేజీలో

ఓట్ల తొలగింపు కుట్రలో మోదీ, షా

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు.

బీజేపీ గెలుపు కోసమే దుర్వినియోగం

ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యువహరించాల్సి ఉండగా.. అధికార పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ గెలుపు కోసం ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేశారని, ఇది బయటపడుతుందనే భయంతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను కాపాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల వ్యవస్థును తమకు అనుకూలంగా మార్చుకుని, రాజకీయ ప్రత్యర్థుల ఓటు బలాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. బిహార్, పశి?చమ బెంగాల్, హరియణా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణలు, ఎన్నికల పరిణామాలను ప్రస్తావిస్తూ.. బీజేపీకి లబ్ధి చేకూరేలా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా, ఆయనపై చర్యలు తీసుకునేందుకు మోదీ, అమిత్ షా ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.

20 కోట్ల ఓట్లు తొలగిస్తున్నారు..

2014లో మోదీ తొలిసారి ప్రధానమంత్రి పదవికి పోటీ చేసిన సమయంలో దేశంలో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2019లో ఈ సంఖ్య 91 కోట్లకు, 2024 ఎన్నికల నాటికి 97 కోట్లకు చేరిందని రేవంత్‌రెడ్డి వివరించారు. అయితే 2026లోకి వచ్చేసరికి 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఈ తొలగించే ఓట్ల సంఖ్యను 20 కోట్లకు పెంచే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య తగ్గడానికి కారణమేంటని ప్రశ్నించారు. ఈ అంశంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని కోరారు.లరాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించే పరిస్థితిని సృష్టిస్తోందని సీఎం విమర్శించారు. ఒకవైపు అధికార పార?టీకి అనుకూలంగా ఉన్న సంపన్నులకు రాజకీయ ప్రాధాన్యం లభిస్తుండగా, మరోవైపు పేదలు, దళితులు, ఆదివాసులు, గిరిజనులు, మైనారిటీల ఓటు హక్కుకే ముప్పు ఏర్పడుతోందని ఆరోపించారు. ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ పథకాలు, రేషన్ వంటి ప్రయోజనాల విషయంలోనూ పేదలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పేదల పక్షాన కాంగ్రెస్ పోరాటం

ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ దేశ ప్రజల దృష్టికి తెచ్చి?చన నాయకుడు రాహుల్ గాంధీ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పుడు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం స్వాతంత్ర్య ఉద్యమం తరహా పోరాటం అవసరమైందంటూ వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితాల సవరణలపై ఉన్న అభ్యంతరాలను పరిష్కరించకుండా, నిరసనలను అణచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.గతంలో ఎన్నికల సంఘం ఒక్క కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే, ఈ సంస్థలో మరింత పారదర్శకత తెచ్చేందుకు పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ముగ్గురు కమిషనర్ల విధానాన్ని తెచ్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని గుర్తుచేశారు.

ఓటు హక్కు కల్పించేందుకు ఎస్ఐఆర్

1950లో నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో, తుర్వాతుత ఇందిరాగాంధీ, వాజ్‌పేయి ప్రభుత్వాల కాలంలోనూ సర్ ప్రక్రియ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అయితే, గతంలో ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన వారిని చేర్చడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టేవారన్నారు. ఇప్పుడు మోదీ, అమిత్ షాల పాలనలో మాత్రం ఇప్పటికే ఓటు హక్కు ఉన్నవారి పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. తమ అధికారానికి అడ్డుగా ఉన్న రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని, ఇప్పుడు వాటితో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని మండిపడ్డారు.

బీజేపీ గెలిచేలా ఈసీ అక్రమాలు: భట్టి

ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ మాత్రమే గెలిచేలా ఎన్నికల కమిషన్ ద్వారా అక్రమాలు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. దేశ పౌరుల ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తోందన్నారు. ఢిల్లీలో నిర్వహించిన సత్యాగ్రహంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రాథమిక హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కుకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ కొంతకాలంగా దేశ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఓటర్ల హక్కుల అంశాన్ని రాష్ట్రపతితోపాటు వివిధ రాజ్యాంగ సంస్థల దృష్టికి గతంలోనూ తీసుకెళ్లామని భట్టి తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధేయ మార్గంలో శాంతియుతంగా సత్యాగ్రహం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

దేశవ్యాప్త ఉద్యమం: మహేశ్ గౌడ్

ప్రధాని మోదీ, కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై యువత తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఓట్ల చోరీపై తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ఓట్ల చోరీ ద్వారానే దేశంలో గెలవాలని బీజేపీ ప్రయతి?నస్తోందని, ఇందుకు ఈసీ మద్దతుగా ఉంటోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయనేందుకు అనేక ఆధారాలు ఉన్నాయని, ఈ అంశంపై సుప్రీంకోర్టు తమ వాదనలను వినాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు.

నినదించిన ఇండీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైన ర్యాలీ సుప్రీంకోర్టు(ాబజుాతీవవఎ జశీబతీ) వరకు సాగింది. అడుగుడుగునా పోలీసులు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాటిని ఛేదించుకుంటూ నేతలు మార్చ్‌లో పాల్గొన్నారు. వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు.'ఓట్ చోర్.. గద్దీ చోడ్', 'సేవ్ డెమోక్రసీ' నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. సుప్రీంకోర్టుకు(ాబజుాతీవవఎ జశీబతీ) చేరుకున్న తర్వాత ఇండీ కూటమి(×చీణ×ూ ఖశ్రీశ్రీఱఅఎవ) నేతలు 11 పిటిషన్లు దాఖలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని, ఎన్నికల అవకతవకలపై విచారణ జరిపించాలని, 'సర్' ప్రక్రియను నిలిపివేయాలని, పేపర్ బ్యాలెట్‌ను పునరుద్ధరించాలని వాటిలో కోరారు. సుప్రీంకోర్టులో సీజేఐ సూర్యకాంత్‌ను ప్రత్యక్షంగా కలిసి వినతిపత్రం ఇస్తామని ముందస్తుగా ఇండీ కూటమి ప్రకటించినప్పటికీ.. ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో ర్యాలీగా వెళ్లి పిటిషన్లు వేశారు. ర్యాలీకి ముందు ఇండీ కూటమి నేతలు కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో సమావేశమయ్యారు. ఇందులో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఎన్సీ (శరద్ పవార్) పార్టీ నాయకురాలు సుప్రియా సూలే, సీపీఐ నేత రాజా, సీపీఎం నేత బేబీ తదితరులు పాల్గొన్నారు. సీజేఐ అపాయింట్‌మెంట్ నిరాకరించడంతో ఎలా ముందుకువెళ్లాలో చర్చించారు. కోర్టు సమయం ముగిసేలోపు వెళ్లి పిటిషన్లు వేయాలని నిర్ణయించారు.

కన్నాట్ ప్లేస్ బారాకంబా జంక్షన్ దగ్గరకు మధ్యాహ్నం 2 గంటల వరకు చేరుకోవాలని.. అక్కడి నుంచి ర్యాలీ మొదలవుతుందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నేతలంతా అక్కడికి బస్సులో చేరుకున్నారు. ఆ తర్వాత ర్యాలీ మొదలైంది. ఇందులో ఖర్గే, రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ నేతలు, ఇతర పార్టీల నేతలు పెద్ద ఎత్తున ర్యాలీకి హాజరయ్యారు.

తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ముఖ్య నేతలు కూడా ఇందులో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కాంగ్రెస్ యూత్ విభాగం ఎన్ఎస్‌యూఐ నేతలు ర్యాలీలో సూపర్ మ్యాన్ బ్యాట్స్‌మన్ మాస్క్‌లను పంపిణీ చేశారు. వాటిని రాహుల్, ఖర్గే కూడా ధరించి.. దేశాన్ని కాపాడుకునేందుకు వస్తున్నామంటూ సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ వార్తలుర్యాలీ సుప్రీంకోర్టుకు సమీపంలోని భగవాన్ దాస్ రోడ్డు వద్దకు చేరుకోగానే పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తోపులాట జరిగింది. కొందరు నేతలు బారికేడ్లు ఎక్కి నినాదాలు చేశారు. ప్రతిపక్షాల ర్యాలీ నేపథ్యంలో కానిస్టిట్యూషనల్ క్లబ్, కన్నాట్ ప్లేస్, సుప్రీంకోర్టు పరిసరాల్లో ఉదయం నుంచే పోలీసులు భారీగా మోహరించారు. కదలికలపై నిఘా పెట్టారు.

ర్యాలీ అనంతరం సుప్రీంకోర్టులో పది పార్టీల తరఫున 11 పిటిషన్లను ఇండీ కూటమి నేతలు దాఖలు చేశారు. కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే.. టీఎంసీ తరఫున ఎంపీ సౌగతా రాయ్, సమాజ్ వాదీ పార్టీ తరఫున ఆ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ పిటిషన్లు వేశారు. ఇక.. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎన్సీపీ (శరద్ పవార్) నాయకురాలు సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, సీపీఐ నేత డి.రాజా, జేఎంఎం ఎంపీ మహువా మాఝీ, సీపీఎం నేత ఎంఏ బేబీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత మహమ్మద్ బషీర్ కూడా పిటిషన్లు వేశారు. రాహుల్ సహా పలువురు నేతలు ర్యాలీలోనే ఆగిపోవడంతో, కోర్టు సమయం ముగుస్తుండటంతో వారి తరఫున లాయర్లు పిటిషన్ దాఖలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని, ఎన్నికల అవకతవకలపై విచారణ జరిపించాలని, 'సర్' ప్రక్రియను నిలిపివేయాలని, పేపర్ బ్యాలెట్‌ను పునరుద్ధరించాలని వంటి అభ్యర్థనలతో వీటిని వేశారు. పిటిషన్లు దాఖలైనట్లు సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది.

నేత్ర పర్వం.. శిలాన్యాసం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులనుద్దేశించి చినజీయర్ స్వామి మాట్లాడుతూ.. "ఆశ్వయుజ మాసంలో సోమవారం రోజున శ్రీవేంకటేశ్వర స్వామి భూమిపై అడుగుపెట్టారు. అదే రోజు ఆలయ నిర్మాణానికి పూజలు చేయడం శుభసూచకం. తితిదే దివ్య ఆలయ నిర్మాణానికి సంకల్పించడం అభినందనీయం. తోచిన సాయం అందించి దేవాలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి" అని చినజీయర్ స్వామి పేర్కొన్నారు. జిల్లాలో ఏ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టినా తుమ్మల సహకరిస్తుంటారని అభినందించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'ఆలయ నిర్మాణంలో భాగస్వామిని కావడం నా పూర్వ జన్మసుకృతం. ఇందుకు సహకరించిన రెండు రాష్ట్రాల సీఎంలకు కృతజ్ఞతలు. శ్రీరాముడి అనుగ్రహంతో భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణం జరుగుతోంది. శ్రీనివాసుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దివ్యాలయం నిర్మిస్తున్నాం' అని పేర్కొన్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశవ్యాప్తంగా ఏడాదిలో 5 వేల దేవాలయాలు నిర్మించడానికి తితిదే ప్రణాళికలు రూపొందించింది. ఖమ్మంలో ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల కారణం. తిరుమలలో రద్దీ సమయంలో 20 వేల మంది భక్తులకు వసతి కల్పించడానికి అలిపిరిలో రూ.2,700 కోట్లతో సమగ్ర టౌన్‌షిప్ నిర్మించాలని ఏపీ సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఎక్కడైనా శ్రీవారి ఆలయం నిర్మించాలంటే స్థానిక భక్తుల భాగస్వామ్యం 25 శాతం ఉండాలి. ఖమ్మంలో ఆలయ నిర్మాణానికి రూ.వంద కోట్ల విలువైన భూమిని కేటాయించడం అభినందనీయం' అని తితిదే ఛైర్మన్ పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ప్రతి రాష్ట్ర రాజధాని, ముఖ్య పట్టణాల్లో దివ్యక్షేత్రాలను నిర్మిస్తున్నామని తితిదే జేఈఓ ఎ.శరత్ తెలిపారు.ఆలయ నిర్మాణానికి ఎంపీ బండి పార్థసారథిరెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. వేడుకల్లో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమస్థలి జంతర్ మంతర్‌కు తాళం

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో కీలమైన ప్రాంతంలో ప్రతిరోజూ ఉద్యమ సెగలను రాజేసే ప్రతిష్టాత్మకమైన జంతర్‌మంతర్‌లో ఇక మీదట ధర్నాలు, ఆందోళనలు, నిరసన ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమని ఢిల్లీ పోలీసులు తేల్చిచెప్పారు.

విద్యార్థి, ఉద్యోగ, యువజన, రాజకీయ, సాంఘిక, సామాజిక సమస్యలకు పరిష్కారాలు కోరుతూ తరచూ తండోపతండాలుగా తరలివచ్చే ఉద్యమకారులతో జంతర్‌మంతర్ కిక్కిరిసిపోతోందని, ఢిల్లీ వాసుల ట్రాఫిక్ సమస్యల్ని కాస్తయినా తగ్గించే లక్ష్యంతో ధర్నాస్థలిని జంతర్‌మంతర్ నుంచి వేరే చోటుకు మార్చుతున్నట్లు ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ ప్రకటించారు. అక్టోబర్ 11వ తేదీన ఇచ్చిన ఉత్తర్వు వివరాలు సోమవారం వెలుగులోకి వచ్చాయి. రాంలీలా మైదాన్, బురారీ గ్రౌండ్, సీబీడీ గ్రౌండ్‌లలో ఇకపై ప్రజాస్వామ్యయుతంగా ధర్నాలు, ఆందోళనలు చేసుకోవచ్చని కమిషనర్ వెల్లడించారు. జంతర్‌మంతర్ నుంచి రాంలీలా మైదాన్ దాదాపు నాలుగు కి.మీ.ల దూరంలో ఉంది. సీబీడీ గ్రౌండ్ ఏకంగా 13 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక ఉత్తరఢిల్లీలోని బురారీ గ్రౌండ్ మరీ దూరంగా 21 కి.మీ.ల దూరంలో ఉంది. కేంద్ర హోం శాఖ నియమించిన కమిటీ సమగ్ర సమీక్ష తర్వాత నూతన ప్రత్యామ్నాయ ధర్నావేదికలను సిఫార్సు చేసిందని, వాటినే ఖరారుచేసినట్లు ఢిల్లీ పోలీసులు వివరణ ఇచ్చారు. గత కొద్దివారాలుగా కాక్రోచ్ జనతాపార్టీ, కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాల ఉద్యమాలతో జంతర్‌మంతర్ హోరెత్తిపోయిన నేపథ్యంలో అక్కడ ఉద్యమకారులు గుమికూడకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో మోదీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. "2022 ఏప్రిల్ 28వ తేదీనాటి ఉత్తర్వుల్లో మార్పులు చేస్తున్నాం. జంతర్‌మంతర్‌లో ధర్నాల సంగతి ఇక మర్చిపోండి. కొత్త ధర్నాస్థలాల్లో ఉద్యమాలను కొనసాగించండి. అక్కడ ఉద్యమాలకు సంబంధించిన విధివిధానాలు, నిబంధనలను త్వరలోనే ప్రకటిస్తాం"అని పోలీస్ కమిషనర్ చెప్పారు. జంతర్‌మంతర్‌లో ధర్నాలకు తాజా తేదీలను ఖరారుచేయాలని కోరుతూ సీజేపీనేతలు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్‌లు సోమవారం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాలు అందజేసిన రోజే ధర్నాస్థలిని మారుస్తున్న విషయం వెలుగులోకి రావడం గమనార్హం. జన్‌పథ్ మెట్రో స్టేషన్ రెండో నంబర్ గేటు జంతర్‌మంతర్‌కు అత్యంత సమీపంలో ఉంది. పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్లు సైతం జంతర్‌మంతర్‌కు సమీపంలోనే ఉన్నాయి. ధర్నాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఢిల్లీ పోలీసులు తరచూ ఢిల్లీ మెట్రో గేట్లు మూసేస్తుండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వేలాది మంది ఢిల్లీవాసులకు తీవ్ర ఇబ్బందికలుతోందని ఢిల్లీ పోలీసులు వాదిస్తున్నారు. ఇక్కడ ధర్నాల వేళ ట్రాఫిక్‌ను మరో మార్గంలోకి మళ్లించడం, అత్యధిక సంఖ్యలో బలగాలను మోహరించడం తలకు మించిన భారంగా తయారైందని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు.

రాంలీలాలో అసలే వద్దు...

ఇకపై రాంలీలా మైదాన్‌లో ధర్నాలు చేసుకోవచ్చంటూ ఢిల్లీ పోలీసులు ఇచ్చిన ఉత్తర్వును ఆ ప్రాంతంలోని వాణిజ్య, రవాణా సంస్థల సంఘాలు తప్పుబట్టాయి. "పాత ఢిల్లీలో కీలకమైన హోల్‌సేల్ మార్కెట్ ఇక్కడే ఉంది. కొత్తగా ఇక్కడ ధర్నాలు చేపడితే టోకుధరల దుకాణ సముదాయాలకు తరలివచ్చే భారీస్థాయిలో సరుకు రవాణా అస్తవ్యస్తమవుతుంది. ఇక్కడ వాణిజ్య లావాదేవీలు, కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటాయి. కొత్త ధర్నావేదికల నుంచి రాంలీలా మైదాన్ పేరు తీసేయండి"అని ది చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ(సీటీఐ) ఒక ప్రకటనలో అభ్యర్థించింది. "జంతర్‌మంతర్‌లో ధర్నాలు ఆపేస్తే మంచిదేగానీ ఇక్కడ మొదలెడతామంటే ఏమాత్రం సబబుగా లేదు. సదర్ బజార్, చాందినీచౌక్, చౌరీ బజార్, ఖారీ బవోలీ, భగీరథ్ ప్లేస్, కాశ్మీరీ గేట్, పహార్‌గంజ్, దర్యాగంజ్, కమలమార్కెట్, లజ్‌పత్‌రాయ్ మార్కెట్, అజ్మీరీ గేట్ ప్రాంతాలన్నీ హోల్‌సేల్ మార్కెట్లే. పండుగల సీజన్‌లో వ్యాపారులు, వినియోగదారులతో ఈ ప్రాంతాలన్నీ అత్యంత రద్దీగా ఉంటాయి. కొత్తగా ధర్నాచౌక్ ఇక్కడికొస్తే వాణిజ్యం తీవ్రంగా దెబ్బతినే ఆస్కారముంది"అని సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ ఆందోళన వ్యక్తంచేశారు. రాంలీలా మైదాన్‌ను 'ధర్నా జాబితా'నుంచి తొలగించాలని ఆలిండియా మోటార్, గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ సైతం ఢిల్లీ కమిషనర్‌కు సోమవారం ఒక వినతిపత్రం అందజేసింది. ఉన్నంతలో బతుకుతున్నాం. ఇప్పుడు హఠాత్తుగా ధర్నాచౌక్ మూసేస్తే మా కుటుంబాలు వీధిన పడతాయి"అని విజయ్ గుప్తా అనే చిరువ్యాపారి ఆవేదన వ్యక్తంచేశారు. "గత 26 ఏళ్లుగా ఇక్కడే పాన్ షాప్ నడుపుతున్నా. నా కుటుంబ అవసరాలు, నా సోదరి చదువులయ్యే ఖర్చు ఈ షాప్‌తోనే వెళ్లదీస్తున్నా. ఇప్పుడు ధర్నాలకు ఆపేస్తే మా కుటుంబం వీధిన పడుతుంది"అని అజయ్ కుమార్ అనే మరో వ్యాపారి ఆందోళనవ్యక్తంచేశారు.



తెలంగాణ ఆడబిడ్డల
ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ..

(మొదటి పేజీ తరువాయి)

దుస్థితి తెచ్చిన దద్దమ్మ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుద్దమంటే చెరువుల్లో చుక్కనీరు లేక ఆడబిడ్డలు కన్నీటి పర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు అధికారికంగా అంగరంగవైభవంగా అన్ని జిల్లాల్లో నిర్వహించారన్నారు. నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు, కాలిపోయిన మోటర్లు, ఎండిపోయిన చెరువులు ప్రత్యక్షం అవుతున్నాయని పేర్కొన్నారు. అధికారికంగా నిర్వహించుడు కాదు కదా, ఆడబిడ్డలు ఆనందంగా ఆడుకుందమంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పక్కన పెట్టి ఢిల్లీలో రాజకీయాలా?

(మొదటి పేజీ తరువాయి)

చేయడమేంటని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. పంటలు వేయొద్దనే సలహాలు ఇవ్వడం మానేసి.. కరెంట్ కోతలు, నీటి కొరతపై వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో భారాస ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సంజయ్ తదితరులతో కలిసి హరీశ్‌రావు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రాష్ట్రంలో కరవు పరిస్థితులుంటే ప్రభుత్వం పట్టింపులేకుండా ఉంది. ఎల్‌నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ శాస్త్రవేత్తలు, భారత ప్రభుత్వ సంస్థలు హెచ్చరిస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులు పంటలు వేయకపోతే ఏం చేయాలి? రైతు కూలీల పరిస్థితి ఏంటి? అందరూ వలసలు పోవాలా? రైతులకు భద్రత కల్పించాల్సింది పోయి భయపెడుతున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట క్షేత్రస్థాయిలో ఏం చేశారు? మేం అధికారంలో ఉన్నప్పుడు వలస వెళ్లిన వారిని వెనక్కి తీసుకొస్తే.. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పొట్ట చేత పట్టుకుని వెళ్లే పరిస్థితి వచ్చింది. బొగ్గు లేదంటే ఎల్‌నినో అంటారు. కరెంట్ లేదంటే ఎల్‌నినో అంటారు. బొగ్గు కొరతకు ఎల్‌నినోకు సంబంధం ఏమిటి? నైనీ గనిలోని బొగ్గును తీసుకొచ్చి ముందుగానే నిల్వలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేదు? మీ ముందుచూపు లేమి వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. ప్రజలకు నీళ్లు అందించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

గులాబీ శ్రేణుల ఉత్సాహం..

(మొదటి పేజీ తరువాయి)

తహసీల్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, అంగడి బజార్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళి అర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. డీజే పాటలకు బీఆర్ఎస్ శ్రేణులు కోలాహలంగా నృత్యాలు చేయడంతో జగిత్యాల పట్టణం గులాబీమయమైంది.

ప్రజా సమస్యలపై నేతల తీవ్ర విమర్శలు : ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. కేసీఆర్ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి, ప్రజల ముంగిటకే పాలన తెచ్చారని కొనియాడారు. రేవంత్ రెడ్డి పాలనలో సాగునీరు అందక, కరెంట్ కోతలతో రైతులు అల్లాడిపోతున్నారని, ఎన్నికల హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పిలుపునిచ్చారు.

రాజ్యాంగ వ్యవస్థలపై ఇండీ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించాలని సచిన్ పైలట్ సైతం గతంలో డిమాండ్ చేశారని గుర్తుచేశారు. ఆనాడు తొలగించాలని డిమాండ్ చేసి, ఇప్పుడు చట్టబద్ధంగా సమగ్ర సవరణ చేపట్టి దొంగ ఓట్లను ఏరివేస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందంటూ వీధుల్లోకి రావడం వారి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు.సుప్రీంకోర్టు స్వయంగా ఓటర్ల సవరణ ప్రక్రియను సమర్థించినప్పటికీ, దాదాపు 42 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు బహిరంగ లేఖ ద్వారా కాంగ్రెస్ నిరాధార 'ఓట్ చోరీ' ఆరోపణలను తప్పుపట్టినప్పటికీ కాంగ్రెస్ తీరు మారలేదని ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు డోర్లు అందరికీ తెరిచి ఉంటాయని సీజేఐ స్పష్టం చేసినా, వ్యవస్థలను పక్కనబెట్టి సుప్రీంకోర్టు ముందే ధర్నాలు చేస్తామని ప్రకటించడం న్యాయ వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేయడమేనని పేర్కొన్నారు.రాష్ట్రపతిని కలిసిన ఇండీ కూటమి ఆధారాలు సమర్పిస్తామంటూ రాహుల్ గాంధీ ముఖం చెల్లక తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. జంతర్‌మంతర్ వద్ద నిరసనలపై సాధారణ ప్రజల ఇబ్బందులు, ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆదేశాల మేరకే ప్రత్యామ్నాయ వేదికలను సూచించారని గుర్తుచేశారు.తెలంగాణలో తీవ్ర వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి, సాగునీరు లేక, 24 గంటల ఉచిత విద్యుత్ రాక రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజాసమస్యలను గాలికొదిలేసి అధిష్ఠానం మెప్పు కోసం ఢిల్లీ ధర్నాల పేరిట నాటకాలు ఆడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో సర్ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, దాదాపు 36 లక్షల మంది అన్ని పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సమక్షంలోనే జరిగిందని, సొంత ప్రభుత్వ ఉద్యోగులపైనే కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. రాజకీయ వార్తలుకర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో గెలిస్తే ప్రజా తీర్పు అని, ఓడిపోతే ఈవీఎంలు, ఎన్నికల సంఘంపై నిందలు వేయడం కాంగ్రెస్ ద్వంద్వనీతి అని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ సవరణ ప్రక్రియపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. 25 ఏళ్లుగా మచ్చలేని ప్రజాజీవితం గడుపుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు తెలంగాణ సమాజం, దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఎన్నికల పారదర్శకత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదని, నేటి యువత (జెన్ జీ, జెన్ ఆల్ఫా) ఆ పార్టీ అసలు చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ సూచించారు. మొదటి సీఈసీ సుకుమార్ సేన్ సోదరుడు అశోక్ సేన్‌ను కాంగ్రెస్ ఎంపీని చేసి న్యాయశాఖ మంత్రి పదవి ఇవ్వడం క్విడ్‌ప్రో కో కాదా అని ప్రశ్నించారు. రాజకీయ వార్తలు

సీఈసీ ఆర్కే త్రివేది పదవీ విరమణ చేయగానే రాజీవ్ గాంధీ ప్రభుత్వం గవర్నర్ పదవి ఇవ్వడం, టీఎన్ శేషన్‌కు 1999లో ఎల్‌కే అద్వానీపై కాంగ్రెస్ టికెట్ ఇచ్చి పోటీకి పెట్టడం, సీఈసీగా పనిచేసిన ఎంఎస్ గిల్‌ను రాజ్యసభకు పంపి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర క్రీడల మంత్రిని చేయడం కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ అకృత్యాలపై షా కమిషన్ తప్పుపట్టిన నవీన్ చావ్లాను సోనియా గాంధీ ఆదేశాలతో ఎన్నికల కమిషనర్‌గా నియమించారని, ఆయన ఏకపక్ష వైఖరిపై నాటి సీఈసీ గోపాలస్వామి 14 ఆరోపణలతో రాతపూర్వక ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు.



సర్పంచ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్....

నిజాంసాగర్, అక్టోబర్ 12 (ప్రజా తీర్పు):

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సోమవారం లబ్ధిదారు సుబ్బురి అనుషవ్వ ఇంటి నిర్మాణానికి మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంజలీ దేవి, ఉపసర్పంచ్ కురుమ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి భర్ధవాల్ ఇందల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలీ దేవి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సొంత ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మార్కింగ్ పూర్తయిన నేపథ్యంలో త్వరలోనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజలీ దేవి, ఉపసర్పంచ్ కురుమ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి భర్ధవాల్ ఇందల్, గైని జగన్, ఆర్ల కిరణ్, సంధిల రాజు, నారాయణ, గోగుల రాజారాం, మారుతి, సురేష్, బొజ్జ రాజు, మత్తమల రాజు, అంజయ్య, శివకుమార్, గంగారాంతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు సజావుగా సాగాలి

- రబీ సీజన్ లో రైతులు వరి సాగు చేయొద్దు
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

హుస్నాబాద్ అక్టోబర్ 1 2 రవీందర్ ప్రజా తీర్పు

బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం హుస్నాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఎల్లమ్మ చెరువు కట్టను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళలకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కట్టపై పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు, నిమజ్జనానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. అత్యవసర వైద్య సేవలు సైతం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ కె. హైమావతి ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని చెప్పారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు రైతులతో మాట్లాడగా ఇందులో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రబీ సీజన్ లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయొద్దన్నారు. పామ్ తోటలు, కూరగాయలు స్వల్పకాలిక పంటలను సాగు చేయాలన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. అనంతరం హుస్నాబాద్ రైతు వేదిక నుండి కలెక్టర్ కె. హైమావతి అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ తిలకించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగేందుకు విస్తృతంగా అన్ని మాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ స్వరూప రాణి, డిహెచ్ఓ సువర్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను మానవ హక్కులను ఏకపక్ష నిర్ణయాలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాలు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12



కార్మిక చట్టాలను మానవ హక్కులను చివరికి ప్రపంచ ఆరోగ్య సూత్రాలను అమలు పరచకుండా ఏకపక్ష నిర్ణయాలతో కార్మిక వర్గాన్ని మానసిక శోభకు గురిచేయడం శోచనీయం ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి ఉత్ ఘాటన సోమవారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా శాంతిఖని మైన్ లో ఉదయం 7:00గంటలకు గేట్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి, విచ్చేసి కార్మికులకు సుదీర్ఘమైన ప్రసంగం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో దోపిడి వర్గ ప్రభుత్వాలకు కార్మిక వర్గ దృక్పథం తెలియని సంఘాలకు సంపూర్ణ రాజకీయ చైతన్యంతో ఆర్టీసీ కార్మికులు మద్యానికి, విచ్చలవిడి డబ్బుల పంపిణీ విధానాలను, పాలకుల మోసపూరిత విధానాలను గుర్తించిన కార్మిక వర్గం ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎర్రజెండాను ఐక్య కూటమిని ఆదరించి 77 డిపోలలో ఆర్టీసీ కార్మికులు విజయ బావుటా ఎగిరివేయడం శుభ పరిణామంగా భావిస్తూ ఆర్టీసీ కార్మిక వర్గానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తుంది.ఈ నేపథ్యంలో సింగరేణి కంపెనీలో రాజకీయ జోక్యాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుచున్నాము. సింగరేణి లో కార్మికులను కట్టు బానిసల కంటే హీనంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం తమ తప్పుడు విధానాలను విరమించుకోవాలి. సింగరేణి కంపెనీకి రావలసిన బకాయిలు ట్రాన్స్కో జెన్కో నుండి ఇవ్వవలసిన 59 వేల కోట్లు బకాయిలను కంపెనీకి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ 13వ తారీకు హైదరాబాదులో విద్యుత్ సంస్థల ముందు జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంలోనే సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డులో ప్రపంచ ఆరోగ్య సూత్రాలను పాటించకుండా సింగరేణి మెడికల్ గైడ్లైన్స్ ను అమలు చేయకుండా ఏ రకమైన ఉద్యోగానికి అర్హత లేని కార్మికులను కూడా ఫిట్ ఫర్ సేమ్ జాబు అంటూ వైద్య అధికారులు కార్మికులను, కార్మిక కుటుంబాలను మానసిక క్షోభ కు గురిచేయడాన్ని మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది కాబట్టి యజమాన్యం మానవ దృక్పథంతో మెడికల్ చేసి కార్మిక కుటుంబాలలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం. విజయదశమికి ఇవ్వవలసిన లాభాల వాటాను ఇంత వరకు ప్రకటించకుండా నికర లాభాలను ప్రకటించకుండా కాలయాపన చేస్తూ కార్మికులను మానసిక క్షోభ గురి చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుంది కావున ప్రభుత్వం తమ మేకపోతు గాంభీరత్వాన్ని విరమించి కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను వెంటనే 40శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. సింగరేణిలో కార్మిక చట్టాల అమలు పారిశ్రామిక సంబంధాలు కొనసాగించకపోవడం కనీసం మెటీరియల్ సప్లై చేయకపోవడం కార్మికులను మానసిక ప్రశాంతతగా ఉండనీయకపోవడం ఇదంతా కూడా ప్రపంచ ఆరోగ్య సూత్రాలను పాటించకపోవడం మానవ హక్కులను అమలు చేయకపోవడం కార్మికుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం. అన్ ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ కిందికి వస్తుంది. ఈ క్లిష్ట పరిస్థితిలో సింగరేణి కోసం కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఎర్రజెండా యూనియన్ నాయకత్వానికి చేయూతనివ్వాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐ టి యుసి వారు రత్నం ప్రవీణ్ ఫిట్ కార్యదర్శి, అధ్యక్షత వహించారు. బ్రాంచ్ కార్యదర్శి మంతెన రమేష్, రత్నం ఐలయ్య, ఏఐ టీయూసీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు, దాడి రమేష్,సహాయ కార్యదర్శి ,రామకృష్ణ, అంజత్ ఖాన్,రాజేశం,ఎస్కే మైన్ మైన్స్ కమిటీ సభ్యులు సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో వినాయక లడ్డూ వేలం పాట - అమ్మ ఆశ్రమానికి విరాళం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ కి తెలంగాణ క్యాబినెట్ లో చోటు దక్కాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరూ ఒకే తాటిపైకి వచ్చి బెల్లంపల్లి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రుల లడ్డూ వేలం పాటలో తాజా మాజీ కౌన్సిలర్, రాష్ట్ర చైర్మన్ భూక్యా రాము నాయక్ రూ.20,000 లకు లడ్డూను దక్కించుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులందరూ ఒకే కుటుంబంగా కలిసి, వినోద్ కి వెన్నంటి ఉండేందుకు ముందుకు వచ్చిన ఈ శుభ సందర్భంగా, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్ గార్ల సూచన మేరకు వేలం పాట ద్వారా వచ్చిన రూ.20,000 నగదును మాజీ కౌన్సిలర్ భుక్య రాము నాయక్,ఈ విరాళాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, రాష్ట్ర నాయకులు చిలుముల శంకర్, మునుమందా రమేష్, పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్, ఉపాధ్యక్షులు శ్యామ్, మత్తమర్రి శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ శంకర్ సింగ్, సీనియర్ నాయకులు,గెల్లి జయరామ్, అష్టల్, బండి రామ్ లక్ష్మణ్ తదితరుల చేతుల మీదుగా అమ్మ ఆశ్రమానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వాసవి జెన్ ప్లస్ జెనరిక్ ఫార్మసీ ప్రారంభం

నూతన వ్యాపార రంగంలోకి సీనియర్ పాత్రికేయులు బండారి శివ

కోరుట్ల అక్టోబర్ 12 ప్రజాతీర్పు



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో సీనియర్ పాత్రికేయులు బండారి శివ నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి జెన్ ప్లస్ జెనరిక్ ఫార్మసీని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ, వార్త దినపత్రిక మెట్‌పల్లి రూరల్ సీనియర్ పాత్రికేయులు బిజ్జూరపు నవీన్ కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారి శివకు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధిస్తూ ప్రజలకు నాణ్యమైన ఔషధ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు హాని కలిగించే బ్రిక్స్ ఫ్యాక్టరీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి!

- బ్రిక్స్ ఫ్యాక్టరీలకు నోటీసులు జారీ చేస్తాం.. సమస్య పునరావృతం కాకుండా చూస్తాంలి
- టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 12



జనసంచారం ఉన్న ప్రాంతంలో, హైవే రహదారిపక్కనేకొనసాగుతున్న బ్రిక్స్ ఫ్యాక్టరీల వల్ల ప్రజలకు, పంట పొలాలకు, పశువులకు, రహదారిపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి (గ్రూపా) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని, పచ్చని పంట పొలాలు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టేకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బోడా బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శిని కలిసి బ్రిక్స్ ఫ్యాక్టరీల సమస్యను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి, పంటలకు హాని కలగకుండా సంబంధిత ఫ్యాక్టరీలపై తక్షణమే విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఫ్యాక్టరీల కార్యకలాపాలను నిలిపివేయాలని కోరారు. దీనిపై స్పందించిన టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్ సమస్యను పరిశీలించి, సంబంధిత ఫ్యాక్టరీలకు నోటీసులు జారీ చేసి, మరోసారి ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రూపా నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రూపా టేకులపల్లి మండల అధ్యక్షుడు బానోత్ జబ్బర్ లాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కంటే ఫ్యాక్టరీలు ముఖ్యం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే కార్యకలాపాలను అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అధికారులు హామీ మేరకు చర్యలు తీసుకోని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజల సమస్యను గుర్తించి స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సర్పంచ్ బోడా బాలు నాయక్‌కు బానోత్ జబ్బర్ లాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి (గ్రూపా) టేకులపల్లి మండల అధ్యక్షుడు బానోత్ జబ్బర్ లాల్ నాయక్ పాల్గొన్నారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యం. బ్రిక్స్ ఫ్యాక్టరీల సమస్యపై ఇచ్చిన హామీ అమలై, ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించాలని స్థానికులు కోరుతున్నారు.

కరీంనగర్ జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ మాత్రలు అందుబాటులో ఉంచాలి
- ప్రైవేట్ ఆసుపత్రుల ఫీజులను నియంత్రించాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 12



కరీంనగర్ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతోపాటు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఈ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జిల్లావ్యాప్తంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. అనేక కుటుంబాల్లో జ్వరపీడితులు ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. అక్కడ అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. ఒక్కో ఆసుపత్రి ఒక్కో విధంగా ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ వైద్య సేవలపై పర్యవేక్షణ పెంచి, ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

బీపీ మాత్రల కొరతను వెంటనే పరిష్కరించాలి

గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లలో బీపీ మాత్రలు అందుబాటులో లేక రక్తపోటు వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు పడుతున్నారని వాసుదేవరెడ్డి తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల వారు మందులు కొనుగోలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రక్తపోటు నియంత్రణలో లేకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అందువల్ల అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో బీపీ మాత్రలను తక్షణమే అందుబాటులో ఉంచి అర్హులైన రోగులకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఫాగింగ్, వైద్య శిబిరాలు నిర్వహించాలి

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కోరారు. ప్రతి బస్తీ, ప్రతి గ్రామంలో ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, ప్రతి బస్తీ, గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరపీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది, మందులు, పరీక్షా పరికరాలు, పడకలు వంటి కనీస సదుపాయాలను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

సీపీఎం ప్రధాన డిమాండ్లు

- జిల్లాలో సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లలో అవసరమైన మందులు, వైద్య సదుపాయాలు కల్పించాలి.
- బీపీ మాత్రల కొరతను వెంటనే పరిష్కరించి రోగులకు ఉచితంగా మందులు అందించాలి.
- సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి.
- ప్రతి బస్తీ, గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించాలి.
- దోమల నివారణకు ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలి.
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజులు, అనవసర పరీక్షల పేరుతో జరుగుతున్న వసూళ్లపై చర్యలు తీసుకోవాలి.

– పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు జిల్లా యంత్రాంగం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని మిల్కూరి వాసుదేవరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, వడ్లూరి కిషోర్ పాల్గొన్నారు.

పోలీసుల అమరుల త్యాగాలు మరువలేనిది

ఈనెల 21 నుంచి పోలీస్ అమరవీరులసంస్మరణ కార్యక్రమాలు ఎస్పీ మహేష్ బిగితెగితె

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 12



రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 21 నుంచి అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా చందుర్తి మండలం లింగంపేట్ గ్రామ శివారులోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు ఆయన తెలిపారు. 21 నుంచి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన 31 వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలు ఎస్పీ వెల్లడించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు పోలీసుల విధులు, త్యాగాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,ప్రజల రక్షణలో పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రక్తదాన శిబిరాలు పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తారని, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి నివాళులు అర్పిస్తారు.అదే విధంగా అమరవీరుల కుటుంబాలను పరామర్శిస్తారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తెలుగు,ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో ఉంటాయనీ అన్నారు. కేటగిరి – 1ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని విద్యార్థుల కోసం సైబర్ నేరాల నివారణలో పోలీసుల – పౌరుల పాత్ర. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటగిరి –2 డిగ్రీ మరియు ఆపై చదువుతున్న విద్యార్థుల కోసం సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర,కేటగిరి –1 కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు 2. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర – సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవటం ఎలా.?

కేటగిరి – 2 ఎస్.ఐ మరియు పై స్థాయి అధికారులు..
1. పౌరుల మన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి.
2. నెలస్థాయి పోలీసు వ్యవస్థ బలోపేతం చేయడం ఎలా.

ఈవ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

–షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు..

జిల్లా పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల



స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలను రూపొందించవచ్చు

షార్ట్ వీడియోలు మూడు నిమిషాలకు మించకుండా రూపొందించాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు, వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలి. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



సేయింట్ అంటోనీస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు రిపోర్టర్ తాండూర్ మండలం), అక్టోబరు 12

బెల్లంపల్లి పట్టణం లోని సెయింట్ ఆంటోనీస్ హైస్కూల్‌కు చెందిన 2004–2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత ఒక్కటయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి సుమారు 40 మంది మిత్రులు హాజరుకాగా, నాటి స్కూల్ రోజులు, పాత జ్ఞాపకాలనునెమరువేసుకుంటూ గడిపిన క్షణాలు అందరిలోనూ ఉద్వేగాన్ని నింపాయి. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా వారు ఘనంగా సత్కరించి,జ్ఞాపిక లను అందించారు. అలాగే పూర్వ విద్యార్థులందరూ కలిసి స్కూల్‌ను సందర్శించి నాటి మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12.



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

- పంటలు ఎండిపోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ ఏ. విజయేందర్ రెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 12

ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడంతో వ్యవసాయానికి విద్యుత్ డిమాండ్ అధికమైందని, అయినప్పటికీ రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తోందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ. విజయేందర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ కోతలపై పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో ఆయన వివరణ ఇచ్చారు. విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ మధ్య అంతరం పెరుగుతున్న పరిస్థితుల్లోనూ వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పంటలను పరిశీలించిన ఎస్ఈ

గంగాధర మండలంలోని ఘర్షకుర్తి, ఆచంపల్లి, ఉప్పరమల్యాల గ్రామాలను ఎస్ఈ సందర్శించి వ్యవసాయ విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు. ఘర్షకుర్తి గ్రామంలో సర్పంచ్ ఆంజనేయులుతో కలిసి పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని సమీక్షించారు. ఈ పరిశీలనలో పంటలు ఎండిపోయిన పరిస్థితి కనిపించలేదని అధికారులు తెలిపారు. పంటలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత ఏఈలకు ఎస్ఈ సూచించారు. ఉదయం 6 గంటల నుంచే విద్యుత్ సబ్‌స్టేషన్లలో త్రీఫేజ్ సరఫరాను పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ప్రస్తుతం పంటలు పొట్ట దశకు చేరుకోవడంతో రైతులు అధిక లోడుతో పాటు రెండు మోటార్లను కూడా వినియోగిస్తున్నారని ఎస్ఈ పేర్కొన్నారు. దీనివల్ల ఎక్కడైనా లోడ్ పెరిగినా, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా అవసరాన్ని బట్టి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత మూడు రోజులుగా వ్యవసాయానికి రోజుకు 12 గంటలకు పైగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించినట్లు వెల్లడించారు.

సమస్యలుంటే 1912కు ఫోన్ చేయండి

విద్యుత్ సరఫరాలో అంతరాయం, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఎదురైతే రైతులు వెంటనే స్థానిక విద్యుత్ సిబ్బంది, మండల ఏఈ, ఏడీఈ లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్ఈ సూచించారు. అలాగే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.



రామ్‌లీలా కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో రూ.1,00,116 చెక్కు అందజేత

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12

రానున్న దసరా పండుగ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నంబర్–1 గ్రౌండ్‌లో నిర్వహించనున్న రామ్‌లీలా కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆధ్వర్యంలో రూ.1,00,116 చెక్కును హిందూ ఉత్సవ కమిటీకి అందజేశారు ప్రస్తుతం ఎమ్మెల్యే ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో, ఈరోజు బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ చేతుల మీదుగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు కోడి రమేష్, నగేష్, బాల సంతోష్, నరేష్ లకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద రమేష్, పిసిసి మెంబర్ చిలుముల శంకర్ కంకటి శ్రీనివాస్, బండి రాము, కొత్తపల్లి శ్యామ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అష్టల్, పట్టణ ఉపాధ్యక్షుడు లెంకల శ్రీనివాస్, మత్తమరి శ్రీనివాస్, ఎండీ వజీయార్, ఎండి వాజిద్, నాగేందర్, అచ్చే సాయికిరణ్, రామిల్ల ప్రదీప్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల భయంతోనే స్టేషన్ భవనం పైనుంచి దూకాను: అజయ్

- రెండు మోటార్ల దొంగతనం కేసులో విచారణకు పిలుస్తున్నారని వెల్లడి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 12



తిమ్మాపూర్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ భవనం పైనుంచి అజయ్ అనే వ్యక్తి దూకిన ఘటనకు సంబంధించి కొత్త వివరాలు వెలుగులోకి వచ్చాయి. రెండు మోటార్లు దొంగతనం చేసినట్లు అజయ్ కరీంనగర్ ఆసుపత్రిలో మీడియాతో వెల్లడించారు. విచారణ పేరుతో తనతో పాటు మరికొందరిని గత మూడు రోజులుగా పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తున్నారని అజయ్ తెలిపారు. పోలీసులు తనను రెండు దెబ్బలు కొట్టడంతో భయపడి స్టేషన్ భవనం పైనుంచి దూకినట్లు ఆయన మీడియాకు చెప్పారు. ఈ ఘటనలో తనకు ఎలాంటి గాయాలు కాలేదని, పోలీసులే తనను ఆసుపత్రికి తీసుకొచ్చారని అజయ్ పేర్కొన్నారు. అయితే, పోలీసులపై అజయ్ చేసిన ఆరోపణలపై అధికారిక స్పందన తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలి

- బెల్లంపల్లి నుంచి భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ శ్రేణులకు దుర్గం చిన్నయ్య పిలుపు



(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12

ఈ నెల 14వ తేదీన సాయంత్రం 5 గంటలకు గోదావరిఖనిలో నిర్వహించనున్న "సింగరేణి కార్మిక గర్జన" భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో, బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దుర్గం చిన్నయ్య, కోరారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు అక్టోబర్ 12



శ్రీ రేణుకా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ జమదగ్ని సమేత నాగుల ఎల్లమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించి ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గణపతి పూజ, పుణ్యా వచనమ, దీక్షాధారణ, అంకురారోపణ, అఖండ దీపస్థాపన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి విశేష అభిషేకము 11 ద్రవ్యాల చేత, నిర్వహించారు. నవరాత్రి మహోత్సవాలలో సందర్భంగా 26 మంది భక్తులు అమ్మవారి దీక్ష స్వీకరించి ప్రతినిత్యం పురోహితులు సంపత్ కుమార్ చేత అమ్మవారికి విశేష పూజలు జరిపిస్తున్నారు. సోమవారం గాయత్రీ మాత రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. స్థానిక గౌడ సంఘం ఉత్సవకమిటీ నేతృత్వంలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతుండగా సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ప్రకాష్,శ్రీధర్. మర్రి శ్రీనివాస్ రెడ్డి. తదితరులు అమ్మవారి దీక్ష తీసుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ద్వితీయ స్థానం.. ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం

- 1,961 ఓట్లతో 17 మంది అభ్యర్థుల్లో రెండో స్థానం కైవసం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 12



కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి విశేష ప్రజాదరణతో 1,961 ఓట్లు సాధించి, మొత్తం 17 మంది అభ్యర్థుల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని పురస్కరించుకుని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల ప్రబంధకారిణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతినిధులు, ఆచార్యులు, మాతాజీలు పాల్గొని ఇంజనీర్ కోల అన్నారెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింతగా సమాజ సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, చింతల కిషన్, బొడ్ల శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ, శిశుమందిర్ డెవలప్‌మెంట్ కమిటీ కార్యదర్శిగా పాఠశాల అభివృద్ధికి ఇంజనీర్ కోల అన్నారెడ్డి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవాభావం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.



కొలన్ శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా దసరా నవరాత్రుల రెండవ రోజు అలంకార వేడుక

నిజాంపేట్, అక్టోబర్ 12(ప్రజాతీర్పు)

నిజాం పేట్ గ్రామములో కనక దుర్గ ఆలయంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు కొలన్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవంతో ప్రారంభమైన విజయదశమి మహోత్సవాలలో భాగంగా నేడు రెండవ రోజు అమ్మవారు కుమారి అమ్మవారి అలంకారంలో చిరునవ్వుతో దర్శనం ఇస్తున్నారు. ఈ రోజు అమ్మవారిని దర్శించుకుంటే కన్నె పిల్లలకు మంచి భర్త లభిస్తాడని, వివాహం కాని పురుషులకు మంచి భార్య లభిస్తుందని, అమ్మవారిని వేడుకుంటే వివాహం జరిగి మంచి కుటుంబంలోకి వెళ్తారని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ ప్రగతి నగర్ 276 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) అమ్మవారిని దర్శించుకుని అందరికీ మంచి జరగాలని కోరారు. ఈ వేడుకల్లో మౌలేశ్వర రావు, మధుసూదన్ రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, ఏలూరి సత్య (నాని), మేడ శ్రీనివాసరావు, సురేంద్ర కుమార్ యాదవ్, సాంబశివరావు, మహేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, బాలకృష్ణ, మహేష్ యాదవ్, నిజాంపేట్ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సెలవుల్లో ఆధార్ పనులు పూర్తి చేసుకోండి

విద్యార్థుల కోసం తాండూరులో ప్రత్యేక కేంద్రాలు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 12

దసరా సెలవులను పురస్కరించుకుని విద్యార్థుల సౌకర్యార్థం ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణ, అప్‌డేట్ సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తాండూర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) తెలిపారు. తాండూర్ మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ)లో ఒక ఆధార్ నమోదు కేంద్రంతో పాటు, తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో మరో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆధార్‌లో పేరు, పుట్టిన తేదీ, చిరునామా, మొబైల్ నంబర్ తదితర వివరాల్లో మార్పులు లేదా అప్‌డేట్ అవసరమైతే సంబంధిత కేంద్రాలను సంప్రదించి సేవలు పొందాలని కోరారు. విద్యార్థుల ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా సంబంధిత సేవలు, స్కాలర్‌షిప్‌లు తదితర అవసరాలకు ఆధార్ వివరాలు కీలకంగా ఉన్నందున, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఎంఈఓ విజ్ఞప్తి చేశారు. దసరా సెలవులను సద్వినియోగం చేసుకుని అవసరమైన ఆధార్ నమోదు, సవరణ, అప్‌డేట్ సేవలను పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు.



హైదరాబాద్‌లో వెలమ కుల బంధావుల ఆత్మీయ సమ్మేళనం

- హస్నాబాద్ వెలమ సంఘం కు (రెండు లక్షల విరాళం) అందించిన ఉడుతాల భాస్కరరావు...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12.

ఉమ్మడి మహబూబునగర్ జిల్లా ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా జూపల్లి గ్రామ వాస్తవ్యులు సామాన్య నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వ్యక్తి ఉడుతల భాస్కర్ రావు. అంచలంచెలుగా వ్యాపార రంగంలో ఎదుగుతూ వచ్చారు. వెలమ కుల సంఘాల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడుతూ ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాల అర్బన్ హస్నాబాద్ గ్రామం లోని వెలమ సంఘం అభివృద్ధి కొరకు (2) అక్షరాల రెండు లక్షల రూపాయల చెక్కు ను హస్నాబాద్ వెలమ సంఘం కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా గ్రామ వెలమ సంఘం కమిటీ సభ్యులు ఉడుతల భాస్కర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లో హైందవ్ గౌరీక్ కన్వేన్సన్ హల్లో జరిగిన ఈ కార్యక్రమం లో హస్నాబాద్ వెలమ సంఘం అధ్యక్షులు సందెల మల్లహల్ రావు, ఉపాధ్యక్షులు చింతనూరి బీమారావు, గోపాటి సురేందర్ రావు,ఎన్నమనేని రత్నాకర్ రావు, జలగం సాగర్ రావు, మరియు పునుగోటి సుగుణకర్ రావు, గ్రామ వెలమ కుల బంధావులు పాల్గొన్నారు.

భువన విజయ గ్రౌండ్ లో 3,116 మందితో కుంకుమార్చన

కేపీహెచ్‌బీకాలనీ అక్టోబరు 12 (ప్రజాతీర్పు)



ఈనెల 17న కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఛత్రపతి ధర్మరక్షణ సేన అధ్య క్షుడు కర్రా వేణుగోపాల్ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్ బీ భువన విజయం గ్రౌండ్ లో సాయంత్రం 4.30 గంటలకు 3,116 మంది మహిళలతో ఈ కార్య క్రమం ఉంటుందన్నారు. కుంకుమ పూజలో పాల్గొనే మహిళా భక్తులకు పూజా సామగ్రి ఉచితంగా అందజేస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సెంట్రల్ పార్క్ సమస్యలపై అసోసియేషన్ వినతిపత్రం

- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి.. నిధులు విడుదల చేయాలి

కొంపల్లి, అక్టోబర్ 12 (ప్రజ తీర్పు)



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెంట్రల్ పార్క్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సెంట్రల్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు, అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గత పాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

గత పాలనలో కాలనీ అభివృద్ధి కోసం పలు హామీలు ఇచ్చినప్పటికీ, వాటిలో అనేక పనులు పూర్తికాలేదని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ ద్వారా మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలనలో మంజూరైన నిధులు, పెండింగ్ పనుల వివరాలను పరిశీలించి, హామీ ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరారు.

డ్రైనేజీ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు

కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు పొంగిపొర్లుతోందని, కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు మంచినీటి పైపులైన్లలో కలిసే ప్రమాదం ఉందని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను కోరారు.

అధ్వానంగా రోడ్లు.. దోమలతో ఇక్కట్లు

కాలనీలో రోడ్ల పరిస్థితి సరిగా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పలు ప్రాంతాల్లో దోమల సమస్య పెరిగిందని తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

నిధులు విడుదల చేసి పెండింగ్ పనులు పూర్తి చేయాలి

గతంలో మంజూరైన నిధులు, ఇచ్చిన హామీలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రస్తుత మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జమ్మి దేవేందర్, కె. వెంకట నారాయణ, సత్యమ్మ, శ్రీనివాస రెడ్డి, చొక్కా రావు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి, అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ పార్క్ నివాసితులు కోరుతున్నారు.



కాసిపేట మండలం లో ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉప కేంద్రం

(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) అక్టోబర్ 12

కాసిపేట మండలంలో ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉప కేంద్రం లక్షల రూపాయాలతో నిర్మించినప్పటికీ ప్రారంభానికి నొచుకోలేదు. మూలకు పడ్డ బాడీ ఫ్రిజర్.ఈ నిర్లక్ష్యానికి బాధ్యులెవరు కాసిపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయలతో నిర్మాణం పూర్తి చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రెండేళ్లు గడిచిపోయిన ఇప్పటి వరకు ప్రారంభించక పోవడం గమనార్హం ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు చేరువుతాయని ఆశించినప్పటికీ, అది ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు నిరాశ ఎదురవుతోంది. ప్రారంభం కాకుండానే మొత్తం గోడలు పగుళ్ళు రావడం చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడం, గర్భిణులకు వైద్య సేవలు,చిన్నపిల్లలకు టీకాలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు వంటి సేవలను అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కాసిపేటలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విలువైన (బాడీ ఫ్రిజర్) మూలకు పడడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడం లేదు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సంబంధిత ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి,కాసిపేట గ్రామపంచాయతీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఐ(ఏ ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి,కొడప అనంతరావు, రాయిసెంటర్ మేటిన ఆదివాసి నాయకులు శిలోజు మురళి,సిరాజ్ ఖాన్,సామాజిక కార్యకర్తలు, మెండ్రపు రాజయ్య,ఉప సర్పంచ్ బుగ్గ గూడెం నిచ్చకొల్ల శంకర్,వార్డు సభ్యులు సోదారి సురేష్, టిఆర్ఎస్ పార్టీ మండల బాధ్యులు.భుక్య తిరుపతి నాయక్ కాంగ్రెస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పిర్యాదు దారులతో మాట్లాడిన ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 12

ప్రజా ఫిర్యాదులపై వేగంగా పోలీస్ సేవలు : జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించాలి

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 12

ఇల్లందు :సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులతో బతుకమ్మ వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.బతుకమ్మ పండుగనుసంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. వివిధ ఏరియాలనుంచిబతుకమ్మలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్టాళ్లు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలాగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి తగిన ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం కృష్ణయ్య సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం జాకీర్ హుస్సేన్, ఏఎస్ఓ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఏరియా వర్క్‌షాప్) నాగరాజు నాయక్, డీజీఎం (ఫైనాన్స్) నాగలక్ష్మి, డీవైసీఎంవో శారదాదేవి, జేకే-5 ఓసీ మేనేజర్ పులి పూర్ణచంద రావు, రామమూర్తి, శివ వీర కుమార్, అంజి రెడ్డి, జి.సుధాకర్, సివిల్ వినయ్ సాగర్, నరసింహారావు, చైతన్యఇతరఅధికారులు పాల్గొన్నారు.

తక్కళ్లపల్లి వద్ద లారీ బీభత్సం.. 27 గొర్రెలు మృతి

- బాధిత గొర్రెల కాపరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 12




తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన మురికి బీరయ్యకు చెందిన 27 గొర్రెలు లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాయి. తక్కళ్లపల్లి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధితుడు బీరయ్యను పరామర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గొర్రెలు మృతి చెందడంతో బీరయ్యకు జరిగిన నష్టంపై అధికారులతో మాట్లాడి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూర్ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, సుందర్‌రావు, మాజీ ఎంపీటీసీ మొగిలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో మహిళలకు చీరల పంపిణీ

- బీజేపీ ఆధ్వర్యంలో 40 మంది మహిళలకు చీరలు.. క్రీడాకారిణి సన అంజుమ్‌కు ఘన సన్మానం

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 12



భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు పులగం తిరుపతి తన సొంత ఖర్చులతో 40 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ హాజరై మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తాండూర్ మండలానికి చెందిన ఎండీ బాబా షబానా కుమార్తె సన అంజుమ్ ఆల్ ఇండియా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సన అంజుమ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దూడపాక భరత్‌కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, యాంగర్ తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కార్యదర్శి గాదె రాజేశం, ఆవుల చందు, న్యాయవాదులు శ్యామరావు, దుర్గం రమేష్, నటీశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్ కామెరా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం





(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)
అక్టోబర్ 12:

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి- కొమురయ్య ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. స్థానికుల వివరాల ప్రకారంగా గత మూడు రోజుల క్రితం కొమురయ్య తండ్రి వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా కరీంనగర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లగా ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో విధి వక్రీకరించి ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న సమయంలో నివసించే పెంకుటిల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం తో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. కట్టుకునే బట్టలు, వంట సామాగ్రి, బియ్యం, పప్పు దినుసులు డాక్యుమెంట్స్, ఆభరణాలు అన్ని పూర్తిగా దగ్ధమయ్యాయి. కాలిపోయిన ఇల్లును చూసి పిల్లలు తల్లి రోధిస్తూ సొమ్మూ సిల్లి పడిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ అనిల్ కుమార్, సర్పంచ్ మారం సునీత- జలంధర్ రెడ్డి సంఘటన స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. సుమారుగా రూ.15 లక్షల వరకు అస్తి నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి ఇల్లు నిర్మించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు కోరుతున్నారు.

సర్పంచ్, గ్రామపంచాయతీ ఆర్థిక సాయం..

బాధిత కుటుంబానికి పండగ పూట కట్టుబట్టలు, నిత్యావసర సరుకులకు గ్రామపంచాయతీ నుండి 25వేల రూపాయలు, గ్రామ సర్పంచ్ మారం సునీత- జలంధర్ రెడ్డి తన సొంతంగా రూ. 25 వేల రూపాయలు, మొత్తం రూ. 50,000/- తక్షణ ఆర్థిక సాయంగా అందిస్తామని పేర్కొన్నారు.



మరవలేని మహనీయుడు అంబేద్కర్

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్12

జగిత్యాల జిల్లా ?ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గోడిశేల్ అశోక్ రాజ్,జగిత్యాల జిల్లా ఏ.ఈ.ఈ ఎస్.ఆర్.ఎస్.పి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా గోడిశేల్ అశోక్ రాజ్ జగిత్యాల జిల్లా ఏ.ఈ.ఈ,ఎస్.ఆర్.ఎస్.పి, మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని,ఆయనను ఒక కులానికి కట్టేసి మాట్లాడటం తగదని, రాజ్యాంగ ఫలాలు అందరికీ పంచిన ఘనత ఆయనదేనని మరువలేని మహనీయుడు అంబేద్కర్ అన్ని కొనియాడారు.

అంబేద్కర్ నామస్మరణ కమిటీ సభ్యులు ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్,సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్,ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.? అనంతరం నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ ?అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం.?ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమాండ్లు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు,న్యాయవాది శానికే మహేష్,విశ్వహిందూ పరిషత్తు మండల అధ్యక్షులు ఎనగందుల రమేష్,చెవులమద్ది మల్లేష్, గంగాధర ఆశయ్య,చెవుల మద్ది పోచయ్య,చెవుల మద్ది నరసయ్య,మారంపల్లి రఘు,దూల స్వామి, దాసరపు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ విఫలం

- ప్రజా పాలనలో రైతుల సంక్షేమం మరిచిందని మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ అక్టోబర్ 12 రవీందర్ ప్రజా తీర్పు



రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆరోపించారు. సోమవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ రోడ్డులో గల డీఈ కార్యాలయం, సబ్ స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో చేపట్టగా వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కరెంటు కోతలు విధిస్తున్న నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని కోరుతూ డీఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించకుండా రైతులను అరిగోస పెడుతుందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు అందించామని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు వంటి పథకాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ కృషి చేసిందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలుపరచడంలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రజా పాలన పేరుతో గొప్పలు చెప్పుకోవడం తప్పితే రైతుల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యుత్ సరఫరా లో అంతరాయాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందే వరకు, రైతులకు న్యాయం జరిగే వరకూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఈ ధర్నా, రాస్తారోకో కార్యక్రమంలో హుస్నాబాద్ మండలం, పట్టణ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలివచ్చి పాల్గొన్నారు.



ఆశాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట అక్టోబర్ 12 ప్రజా తీర్పు ప్రతినిధి

ఆశ కార్యకర్తలకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు వరంగల్ జిల్లా కేంద్రంలో రాజరాజేశ్వర గార్డెన్ లో జరిగే సమ్మె సన్నహాక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పి పి యూనిట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ కి 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం తో పాటు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మూడు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ నెరవేర లేదని ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిన్న ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో వికారాబాద్ జిల్లా ఆశాల సమ్మె నన్న హాక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి ఎక్కడికి అక్కడ ఆశలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశాలు నిర్వహించుకున్న నిరసనలు తెలిపిన నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు రేపు జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి మంజుల వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరవుతున్నారని జిల్లాలో ఉన్న ఆశాలందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పిపి యూనిట్ అధ్యక్షురాలు సంధ్య కార్యదర్శి భారతి జమున రమ జ్యోతి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు ఊరట -- ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి సరఫరా ప్రారంభం

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) అక్టోబర్12



జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, పంటలకు నీటి కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతుల పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, రైతుల పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందనతో నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చొరవతో ఎస్సారెస్పీ (ఎ=స్రా) కాలువ ద్వారా నీటి సరఫరా ప్రారంభమైనట్లు పేర్కొంటూ, ఈ చర్య రైతులకు ఊరటనిస్తుందని తెలిపారు. నీటి సరఫరాతో పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఏర్పడటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి, రైతుల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, నీటి సరఫరాకు చర్యలు చేపట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇలాంటి చర్యలను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాము. ఇట్లు, కడారి తిరుపతి పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలి

- తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజా తీర్పు)సిరిసిల్ల, ప్రజా తీర్పు) అక్టోబర్ 12



సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని రైతు వేదికల నుంచి రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయని, సాగునీటి లభ్యత పరిమితంగా ఉండటంతో రైతులు యాసంగి 2026--27 పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సాగుకు దూరంగా ఉండాలని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలను పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, రానున్న జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పశుసంపదను కాపాడుకోవాలి

పశుసంపదను కూడా రక్షించుకోవడం అత్యంత ముఖ్యమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పశువులకు తగినంత తాగునీరు, మేత అందుబాటులో ఉండేలా పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి నుంచే రైతులకు అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గిందని, మహబూబ్‌నగర్ ప్రాంతంలో కూరగాయల సాగు పెరిగిందని వివరించారు. యాసంగిలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుపై రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగాన్ని పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రైతులు తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని నమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు, అందుబాటులో ఉన్న నీటి వివరాల ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. యూరియా, విత్తనాల లభ్యతకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

స్పష్టమైన సమాచారం ఇవ్వాలి

పంటలకు నీటి సరఫరా, విద్యుత్ లభ్యతపై అధికారులు రైతులకు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమాచారం అందించాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎంత విద్యుత్ సరఫరా చేయగలమనే వివరాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు.విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు థర్మల్ విద్యుత్ కేంద్రాలు గరిష్ట సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గి, కరువు పరిస్థితులు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ ప్రభావం మరింత బలపడవచ్చని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఖరీఫ్ సాగు విస్తీర్ణం 15 శాతం తగ్గిందని వివరించారు. పత్తి, వరి పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని,రైతు భరోసా కింద 75 లక్షల మంది రైతులకు రూ.8,500 కోట్ల నిధులు విడుదల చేశామని,లక్ష ఎకరాలకు స్ప్రింక్లర్లు పంపిణీ చేశామని,ఖరీఫ్‌లో సబ్సిడీ విత్తనాలు అందించామని వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీరు, పశువుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని, 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని సీఎస్ సూచించారు. గత ఏడాది రోజుకు సగటున 25 వేల మంది కూలీలు పనులకు హాజరుకాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు చేరిందని తెలిపారు. నెలాఖరుకు రోజువారీ కూలీల హాజరును ఐదు లక్షలకు పెంచేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటి సంరక్షణ పనులు, చెరువులు, కుంటల్లో పూడికతీత,నీటి నిల్వ నిర్మాణాలు, ఫామ్ పాండ్స్, వ్యక్తిగత, సామూహిక సోక్ పిట్ల నిర్మాణం వంటి పనులను చేపట్టాలని సూచించారు. పశువులకు మేత అందుబాటును పెంచే పనులను చేపట్టాలని తెలిపారు.మార్చి 2027 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనంగా రూ.6,500 కోట్ల మేర పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లో గతంలో 3,750 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా, ఈ ఏడాది సుమారు 930 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి అయిందని వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచడంతో పాటు మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

భారత వాతావరణ శాఖ నిపుణురాలు డాక్టర్ ఎ. శ్రావణి మాట్లాడుతూ, ప్రస్తుతానికి తెలంగాణలో చెప్పుకోదగిన వర్షాలు కురిసే అవకాశం లేదని తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసాయని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. వేడి వాతావరణంతో గృహ ఇతర అవసరాలకు విద్యుత్ వినియోగం సాధారణంకంటే దాదాపు 25 శాతం ఎక్కువ పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన సాగు నీటి ప్రాజెక్టులలో ఆశించిన స్థాయిలో నీటి మట్టం లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయిందని పేర్కొన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీరు ప్రస్తుతం తాగు నీటికి, పశు సంపద సంరక్షణకు వినియోగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు నీటి వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి రైతుల ను కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటి పారుదల శాఖ,ఎన్పీ డీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాండ్ మేళం కళాకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

శేరిలింగంపల్లి, అక్టోబరు 12 ప్రజా తీర్పు

బ్యాండ్ మేళం కళాకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కళాకారుల ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బ్యాండ్ మేళం కళాకారులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కళారంగాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం తగిన గుర్తింపు, భద్రత, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. ఇందులో భాగంగా అర్హులైన కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, సాంస్కృతిక శాఖ గుర్తింపు కార్డులు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, బ్యాండ్ మేళం కళాకారులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. కళాకారుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్కంగల్ల నవీన్ కుమార్, కోశాధికారి ఎన్. వెంకటేష్, కె. ధీరజ్, పి. నరేష్, యు. రాజు, వి. దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల పండుగ.. పది తరాలకు గుర్తుండేలా జరిగింది...

- పదేళ్ల పండుగ ను నలుదిశల చాటి చెప్పేలా ముగింపు సభ
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట అక్టోబర్12 ప్రజా తీర్పు



సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ పది తరాలకు గుర్తు ఉండేలా జరిగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు.. ముగింపు సభ అద్భుతం గా జరిగిందని సభ కు తరలివచ్చిన ప్రజానీకానికి కృషి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు హరీష్ రావు కృతజ్ఞతలు తెలిపారు... సిద్దిపేట జిల్లా ఏర్పాటు జరిగి పదేళ్లు అయిన సందర్భంగా జిల్లా పండుగ చేద్దామని నిర్ణయం తీసుకున్నప్పటి నుండి నిన్న ముగింపు సభ అయ్యేంత వరకు ఎన్నో కార్యక్రమాలు ఎంతో మంది వివిధ రూపాల్లో చేశారని, ఎవరికీ వారు స్వచ్ఛందంగా నిర్వహించారని చెప్పారు... సన్నాహక సమావేశం లో ఎంతో మంది తమ సలహాలు సూచనలు ఇచ్చారని వారి అభిప్రాయాలు స్వీకరించి మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయిన కవులు, కళాకారులు, జర్నలిస్టులు, వైద్యులు, లాయర్లు, ప్రజాసంఘాలు, వ్యాపారులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు తదితర సంఘాల ప్రతినిధులకు హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు... పదేళ్ల పండుగను మూడు గత వారం రోజుల నుండి పత్రిక ప్రకటనలు, ప్రత్యేక కథనాలు ప్రచురించి యూట్యూబ్ ఛానల్స్ ద్వారా సిద్దిపేట ఖ్యాతి ని ప్రపంచం స్థాయి లో తెలియజేశారని, అదేవిదంగా సోషల్ మీడియా లో ఎవరికీ వారు స్వచ్ఛందంగ సిద్దిపేట జిల్లా పండుగ స్ఫూర్తి ని చాటి చెప్పారని ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక ధన్యవాదములని చెప్పారు.. ఈ స్ఫూర్తి సిద్దిపేట జిల్లా అభివృద్ధి లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.



టేకులపల్లి జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 12

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు వాసు, లాలు, మాధవరావు, భావనారాయణ, నారయ్య, అటెండర్ మక్బుల్ హాజరయ్యారు. పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ అజ్మీర జగన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఐక్యతను కొనియాడారు. 23 ఏళ్ల తర్వాత కూడా పాఠశాలను, గురువులను మరువకపోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పూర్వ విద్యార్థులు సర్వేష్ , లాలయ్య, బాలాజీ, రవి, ప్రకాష్, సతీష్, రాజు, నరేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలకు 10 ఫ్యాన్లు అందజేశారు.

15వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 12



సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ గారి వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, మాజీ డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది గారు, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య గారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించి, పట్టణ అభివృద్ధికి కృషి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా,పట్టణ, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎం ఎస్ హైపర్ మార్కెట్‌ను ప్రారంభించిన టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్

(మంచిర్యాల,, దండే భూమన్న ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 12



మంచిర్యాల: కలెక్టర్ కార్యాలయం రోడ్ లోని టిఎన్జీఓ కాలనిలో ఏర్పాటు చేసిన ఎం ఎస్ హైపర్ మార్కెట్‌ను టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మారం జగదీష్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో వ్యాపార రంగంలో రాణించాలంటే నాణ్యత, నిజాయితీ, నమ్మకం ఎంతో ముఖ్యమని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులను అందుబాటు ధరల్లో అందిస్తూ, వారి ఆదరణ పొందే విధంగా వ్యాపారాన్ని కొనసాగించాలని సూచించారు. వ్యాపారంలో లాభాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా వినియోగదారుల సంతృప్తి, వస్తువుల నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట వేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ, స్థానికంగా ఇటువంటి వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎం ఎస్ హైపర్ మార్కెట్ ప్రజల మన్ననలు పొందుతూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి సునీత, టీఎన్జీఓస్ నాయకులు, పలువురు ప్రముఖులు, కాలనీ వాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరై తమను ప్రోత్సహించిన ముఖ్య అతిథులు, టీఎన్జీఓ నాయకులు, ప్రముఖులు, కాలనీ వాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ ఎం ఎస్ హైపర్ మార్కెట్ నిర్వాహకులు తీగల శ్రీనివాస్ రావు, సిజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నాణ్యమైన సరుకులను న్యాయమైన ధరలకు అందించి, ప్రజల ఆదరణతో సంస్థను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, సెక్రటరీ సునీత,కెజియా రాణి, మాజీ సెక్రెటరీ రామ్ మోహన్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోసిన్, నాయకులు నరేశ్,శ్రీనివాస్ భూమేష్, మొండయ్య పాల్గన్నారు.



గాయత్రి నగర్‌లో భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యను పరిశీలించిన బండి రమేష్

కూకట్పల్లి, అక్టోబర్12(ప్రజాతీర్పు)

గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా భూ సమస్యకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించి, స్థానికంగా నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాయత్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట అక్టోబర్ 12 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ



దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి గుండెబోయిన ప్రభాకర్ గౌడ్ గాయపడడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రభాకర్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రాజు ప్రభాకర్ గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు,ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కొండి రాము గౌడ్, పట్టణ అధ్యక్షులు తాబేటి శ్రీనివాస్ గౌడ్, చింత రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బండి రాజు గౌడ్ కుటుంబానికి పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సహాయం

- కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్

నర్సంపేట అక్టోబర్ 12 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండి రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ మరియు మిత్రులు పరామర్శించారు. అనంతరం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి కష్టాల్లో ఉన్న వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన గ్రామ పెద్దలు రాజు కుటుంబానికి సహకారం అందించాలని బండారి కొమురయ్య, దండు రమేష్, పొన్నం శ్రీనివాస్ లు పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ కు తెలియజేశారు. దండు చిరంజీవి ముదిరాజ్ స్పందించి గ్రామ శాఖ బాధ్యులు సోనబోయిన రాజు ముదిరాజ్, భూమ సంపత్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపకులు పెసరు రాజన్న ముదిరాజ్, రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ లు 100 కేజీలు బియ్యం మరియు తోటకూరి పెద్ద రాజు 25 కేజీల బియ్యం మొత్తం 125 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం బండి రాజు గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కులాలకు అతీతంగా ఐక మత్యంతో కలిసి ఒకరికి ఒకరు గౌరవించుకుంటూ చేయూతను అందిస్తూ ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు. కీర్తిశేషులు బండి రాజు కుటుంబానికి సహకారం అందించిన పెసరు శాంతమ్మ - సత్యనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పెసరు రాజన్న ముదిరాజ్, పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, తోటకూరి పెద్ద రాజు మరియు దహన సంస్కారాలకు కర్ర సహకారం అందించిన సోనబోయిన అనిత-రాజు లకు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతుని భార్య సంధ్య మాట్లాడుతూ.. నా భర్త చనిపోయి కష్టకాలంలో ఉన్న మాకు తోడుగా నిలిచి దహన సంస్కారాలు నిర్వహించలేని స్థితిలో ఉన్న మాకు సాయం చేసిన వారికి అదే విధంగా చేయూతను అందిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, దండు రాజు, శివకృష్ణ, సందీప్, ఎస్ కే గోరేమియా, భూరగాని వేణు బండారి కొమురయ్య, సోనబోయిన రాజు, దండు సాంబయ్య, బండి వీరన్న, మేక రమేష్, అక్కపెల్లి రాజేందర్, గంగరబోయిన నవీన్, భూరగాని మధుసాయి, రాములు, రాజు, రమేష్, సందీప్ లతో పాటు కుటుంబ సభ్యులు భార్య సంధ్య, కుమారుడు అభయ్, కూతురు అక్షిత లు పాల్గొన్నారు

గులాబీ మయమైన జగిత్యాల... 10 ఏండ్ల సంబరం...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 12.



కేసీఆర్ పాలనా వికేంద్రీకరణతో నూతన జిల్లాలు ఏర్పడి దశాబ్దం కాలం పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఏర్పాటు దశాబ్ది ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి, పాత బస్టాండ్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ అంగడి బజార్ వరకు వేలాది మందితో భారీ పాదయాత్ర, ర్యాలీ నిర్వహించారు. సభలో అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించి, ఉద్యమకారులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధుతో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపితే, రేవంత్ రెడ్డి మూర్ఖత్వంతో సాగునీరు, కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. జిల్లాకో మెడికల్ కాలేజీని కేసీఆర్ మంజూరు చేస్తే, అభివృద్ధి కోసమంటూ పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే ఆ భవనాలను ఎందుకు పూర్తి చేయించలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. రోళ్లవాగులోకి వెంటనే 0.25 టీఎంసీల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి' అని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కేసీఆర్ 46 వేల చెరువులు పునరుద్ధరించి, 273 కోట్ల మొక్కలు నాటితే, రేవంత్ పాలనలో 4 వేల పాఠశాలలు మూతపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ చిన్న జిల్లాలతో పాలనను కేసీఆర్ ప్రజల ముంగిటకు తెస్తే, కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఎరువుల కోసం చెప్పుల క్యూలు వచ్చాయని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, నేత చల్లెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. రైతు భరోసా, పింఛన్ల హామీలను కాంగ్రెస్ అటకెక్కించిందని, కేసీఆర్‌ను రోజూ తిడితే పంటలకు నీళ్లు రావని ఎద్దేవా చేశారు. సీనియర్ నాయకులు ఓరుగంటి రమణారావు, దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో దోపిడీ సాగుతోందని, సొంత లాభం కోసం పార్టీ మారిన నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని, గులాబీ శ్రేణులు ప్రజా సమస్యలపై పోరాడాలని స్పష్టం చేశారు. ఈ ఉత్సవాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్యాక్స్ చైర్మన్లు, వేలాది మంది గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫోర్ట్ వర్త్ దేవాలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చిన జగన్మాత
- విశేష అభిషేకాలు, పారాయణలతో ఆధ్యాత్మిక శోభ

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్)



ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాల్లో శక్తి ఆరాధనకు ప్రతీకగా నిలిచే శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జగన్మాతను వివిధ రూపాల్లో ఆరాధించే ఈ పవిత్ర పర్వదినాల్లో భాగంగా, అమెరికాలోని ఫోర్ట్ వర్త్ హిందూ దేవాలయంలో ఆదివారం సాయంత్రం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో అందంగా తీర్చిదిద్దిన ఆలయంలో నవరాత్రుల తొలి రోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సనాతన ధర్మ సంప్రదాయంలో బాలా త్రిపురసుందరి రూపం బాల్యసౌందర్యానికి, జ్ఞానప్రదాయినీ తత్త్వానికి, దైవిక శక్తికి ప్రతీకగా పూజలందుకుంటుంది. అమ్మవారి అనుగ్రహంతో సకల శుభాలు సిద్ధించాలని, కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, సమాజంలో ధర్మం, సౌభాగ్యం పరిఢవిల్లాలని భక్తులు ప్రార్థించారు.

శాస్త్రోక్తంగా విశేష పూజలు

ఆలయ ప్రధానాచార్యులు మురళీ కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు రావల్ ధృవాచార్య వేదోక్త, ఆగమోక్త సంప్రదాయాలకు అనుగుణంగా పూజా కార్యక్రమాలను శ్రద్ధాసక్తులతో నిర్వహించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు సమర్పించి, అనంతరం లలితా సహస్రనామ పారాయణం, సహస్రనామావళి అర్చన, శ్రీదేవి ఖడ్గమాలా స్తోత్ర పారాయణాలతో ప్రత్యేక ఆరాధన గావించారు. అమ్మవారి దివ్య నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగగా, మంత్రోచ్ఛారణలు, పూజా విధానాలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తాయి. శ్రీలలితా పరమేశ్వరి అనుగ్రహం కోసం భక్తులు ఏకాగ్రతతో ప్రార్థనలు చేసి, అమ్మవారి దివ్యదర్శనంతో పులకించిపోయారు. భక్తి, శ్రద్ధ, సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పూజా కార్యక్రమాలు నవరాత్రి మహోత్సవాలకు శుభారంభంగా నిలిచాయి.

భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నవరాత్రి వేడుకలు

భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలను విదేశీ గడ్డపై సజీవంగా నిలుపుతూ, భావితరాలకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించడంలో ఫోర్ట్ వర్త్ హిందూ దేవాలయం విశేష కృషి చేస్తోంది. నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ విశేష పూజలు ప్రవాస భారతీయుల్లో భక్తిభావాన్ని పెంపొందించడమే కాకుండా, కుటుంబ సమేతంగా దైవారాధనలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వెంకటేశ్వరరావు నంబూరు, లక్ష్మీ నంబూరు, మురళి వెన్నం, రన్నా రజనీ జానీ, కిరీట్ పటేల్, మౌలేష్ త్రిపాఠీ పూర్ణిమ బెన్ పటేల్ సురేంద్రబాబు బిక్కి సచ్చిదానంద దేవదాస్, ప్రొఫెసర్ శంకరన్ రాంప్రసాద్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి దివ్య కృపతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని, సకల జనులు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు. శక్తి స్వరూపిణి జగన్మాతను కొలుస్తూ ప్రారంభమైన ఈ శరన్నవరాత్రి మహోత్సవాలు రానున్న రోజుల్లోనూ మరిన్ని విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులకు దైవానుభూతిని అందించనున్నాయి. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, దాండియా కార్యక్రమం నిర్వహించారు



ఓట్ల తొలగింపును నిరసిస్తూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్ 12

ఎస్ ఐ ఆర్ లో ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఆగ్రహం: మల్కాజిగిరిలో భారీ నిరసన -- సిఈసి రాజీనామాకు డిమాండ్

?మల్కాజిగిరి: ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్×ఆర్) ప్రక్రియలో అక్రమంగా ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ మల్కాజిగిరి ఆనంద్ బాగ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీకాంత రెడ్డి నాయకత్వంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపులో భాగంగానే ఈ ఆందోళనా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ సూచనల ప్రకారం.. తొలగించిన ప్రతి ఓటరుకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని తేల్చిచెప్పారు.

?సిఈసి రాజీనామా వరకు పోరాటం:

రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపును అందుకుని మధ్యాహ్నం 3 గంటలకు నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ జాతీయ జెండాలు, పార్టీ జెండాలు, కండువాలతో నిరసనలు వ్యక్తపరిచారని అన్నారు. ఎస్ ఐ ఆర్ (ఎస్×ఆర్) ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు ఈ నిరసనలు ఆపేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం నిర్వహించే ఈ ఆందోళనకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు.

?గాంధీ పార్క్‌లో భారీ నిరసన ప్రకటన:

కార్యక్రమంలో భాగంగా, బుధవారం మల్కాజిగిరిలోని గాంధీ పార్క్ వద్ద నియోజకవర్గ స్థాయి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళనకు కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

?కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఈ నిరసన కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్, జి.ఎన్.వి. సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎకే మురుగేష్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, యూసుఫ్ భాయ్, పిట్టల నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, చెన్న రెడ్డి, పార్థ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, ఆశా, చిత్ర గోకుల్, శారద, పుష్పలత, కనకలక్ష్మి, లక్ష్మి, సయ్యద్ మబ్బు, బ్రహ్మయ్య, రామకృష్ణ, రాము, చుంకు శ్రీనివాస్, షకీల్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకర్ సీడ్స్ నిర్వాకం

హుస్నాబాద్ అక్టోబర్ 12 రవీందర్ ప్రజా తీర్పు

- వరి సాగుతో నష్టాలు.. డబ్బుల కోసం రైతుల ఎదురుచూపులు
- చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు



శ్రీకర సీడ్స్ నిర్వాకంతో రైతులు పంట నష్టపోయారు.శ్రీకర్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి వరి సాగు చేసి తీవ్రంగా నష్టపోయామని, తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయడంతో పాటు సంబంధిత కంపెనీ ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. అంతకపేటకు చెందిన బదనపురం మొగిలి (రేషన్ డీలర్), జీలుగుల గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్‌రెడ్డి శ్రీకర్ సీడ్స్ కంపెనీకి సంబంధించిన వ్యవహారాల్లో తమను సంప్రదించారని పేర్కొన్నారు. తమ బావుల వద్దకు వచ్చి శ్రీకర్ సీడ్స్ వరి విత్తనాలు సాగు చేస్తే ఎకరానికి రూ.70 వేల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారి మాటలు నమ్మి గత యాసంగి సీజన్‌లో వరి సాగు చేయగా, ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పండిన ధాన్యాన్ని తీసుకెళ్లినప్పటికీ తమకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై హుస్నాబాద్ సీఐ శ్రీధర్ ను కలిసి ఫిర్యాదు చేయగా, నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. గడువు ముగిసిన తర్వాత తిరిగి సంప్రదించగా, డబ్బులు లేవని చెప్పడంతో పాటు తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ స్పందించి, సంబంధిత కంపెనీ, ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులను ఆదేశించాలని, తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.



ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మాజీ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 12)

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూడాలని వారికి అండగా ఉండాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ కార్యకర్తలకు బోధించారు. కార్యకర్తలు నిరసన పడవలసిన అవసరం లేదని వచ్చేది మన ప్రభుత్వం ఏమని అన్నారు. సోమవారం కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశానికి సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యం నింపుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు పెర్యాల దేవేందర్ రావు పెరుగు నరేందర్ రెడ్డి కొక్కుల సురేష్ పొన్నాల లక్ష్మణ్ రాజిరెడ్డి తోట ఆంజనేయులు సంది శ్రీనివాసరెడ్డి ఇప్పలపల్లి కృష్ణమూర్తి జగదీశ్వర చారి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జంతర్ మంతర్‌లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాంగ్రెస్ నేతల నిరసన

- ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు

నర్సంపేట అక్టోబర్ 12 ప్రజా తీర్పు ప్రతినిధి

ఢిల్లీ: ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి,లి రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, జాటోతు రామచంద్ర నాయక్, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమ్మిండ్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని నినదించారు.

రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు

- ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులను రాజకీయం చేస్తారా?
- రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- రైతులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది
- కాంగ్రెస్ నేతల విమర్శ

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 12)



రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో కరువు ఛాయలు అలుముకుంటున్న నేపథ్యంలో రైతుల సమస్యలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్నారు. రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ ప్రజలను, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. రైతుల సంక్షేమం, పంటల రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామ్ రెడ్డి రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనంతుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

పదేళ్ల పాలనలో రైతులకు అన్యాయం

బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కరీంనగర్ రూరల్ మండలంలో గతంలో పడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్నప్పుడు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించి, చివరకు రైతులకు ఒక్క పైసా కూడా చెల్లించలేదని విమర్శించారు. పదేళ్లపాటు రుణమాఫీ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిందని గుర్తుచేశారు.

కరువును రాజకీయం చేయడం తగదు

ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయని, ఇలాంటి సమయంలో రైతుల సమస్యలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూడడం సరికాదని అన్నారు. కరెంటు కోతలు, మోటార్లు కాలిపోతున్నాయంటూ రైతుల్లో ఆందోళన కలిగించే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా రైతులను ఆందోళనకు గురిచేయడం మానుకోవాలని సూచించారు.

రైతుల కోసమే ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదల..

రైతుల పంటలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేసిందని నాయకులు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు. సాగునీటి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించకుండా విమర్శలు చేయడం ప్రతిపక్ష నేతల అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగించే రాజకీయాలకు స్వస్తి పలికి, వారి సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు పలికారు.

ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే

రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. గతంలో విద్యుత్ సమస్యలపై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, విద్యుత్ కోసం జరిగిన పోరాటాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన పలువురు నేతలు నేడు బీఆర్ఎస్‌లో కొనసాగుతూ రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాకుండా వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రైతులకు రుణమాఫీతో పాటు పంటల రక్షణ, సాగునీటి సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు తెలిపారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని, రైతుల పేరుతో రాజకీయాలు చేస్తే తగిన సమయంలో ప్రజలే సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020